
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 27 ఏప్రిల్ 2024 పేజీలు 8

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా బూరగడ్డ నారాయణ కిషన్ తేజ్ నియామకం

పెడన మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నూతన పదవులు నియామకంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బూరగడ్డ నారాయణ కిషన్ తేజ్ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు



కింజారపు అచ్చం నాయుడు ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు టిడిపి ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ కుమారుడు కిషన్ తేజును రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నామన్నారు. ఈ నియామకాలు నూతన పదవుల నియామకంలో భాగంగా కృష్ణ జిల్లా నుంచి తేజు ఒకరికే అవకాశం దక్కింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తేజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇకపై రాజకీయాలలో తాను క్రియాశీలక పాత్ర పోషిస్తానని అన్నారు. ప్రస్తుతం టిడిపి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

### పడకేసిన పారిశుధ్యం....వార్డుల్లో

## పేరుకుపోతున్న చెత్తకుప్పలు..



ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:ఒక్క ఛాన్స్ అని ప్రజలకు అనేక హామీలతో మోసం చేసి మొండితోక వసూల్ బ్రదర్స్ ఓట్లు వేయించుకున్నారని ఎన్డీయో కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య మండిపడ్డారు. శుక్రవారం నాడు నందిగామ పట్టణంలో 7వ వార్డులో ప్రచారం నిర్వహిస్తుండగా స్థానిక మహిళలు అక్కడి చెత్త, మురుగు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామి ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీలు ఇచ్చి ఐదేళ్ల పదవి కాలం ముగిసినా, ఆ హామీ గురించి అతీగతీ లేదుని మొండితోక వసూల్ బ్రదర్స్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానికులు ఇన్ని బాధలు పడుతుంటే పట్టించుకోకుండా మళ్లీ ఇప్పుడు మాయ మాటలతో ఓట్లు దండుకునేందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. నవ నందిగామ అంటూ గప్పాలు కొడుతున్న వసూల్ బ్రదర్స్ కు ఈ సమస్యలు ఎందుకు కనబడటం లేదని ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ఈ సమస్యలపై సత్వర చర్యలు చేపడతామని స్పష్టం చేసారు.

## మళ్లీ ఎగిరేది వైఎస్ఆర్ జెండానే..



### విమల భాను

జగ్గయ్యపేట,ఏప్రిల్26,మేజర్న్యూస్: రాష్ట్రంలో, అలాగే నియోజకవర్గంలో మరోసారి ప్రజల ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని విమలభాను పౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు.

జగ్గయ్యపేటమండలం, ధర్మవరపుపాడు తండా రాంకో కోటర్స్ నందు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను, కుమార్తె పద్మ ప్రియాంక,సోదరి జయశ్రీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ ప్రియాంక మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరొకసారి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఉదయభానుని భారీ తరువాయి 2లో..

## టిడిపి అధికారంలోకి రాగానే 3వేలు నిరుద్యోగ భృతి

### శ్రీరామ్ శ్రీదేవి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూత నిచ్చేందుకు టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రతినెల రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వనన్నట్లు టిడిపి,జనసేన,బిజెపి పార్టీల నియోజకవర్గ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఉ సతీమణి శ్రీరాం శ్రీదేవి తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని తోట బజార్ నందు ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగు దేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను తాతయ్య చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమైందని ,పారిశ్రామిక రంగం వెనుకబడటంతో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పారిశ్రామిక రంగం ఊపందుకుందని నిరుద్యోగ సమస్య లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు



జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త సమానంగా పాలన సాగేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నియోజకవర్గ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి తాతయ్య అలాగే విజయవాడ టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని లను సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



## తూర్పు లో ఖాళీ అవుతున్న టీడీపీ,జనసేన

### దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తూర్పు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై టీడీపీ,జనసేన నాయకులు ఆయా పార్టీలను వదలి వైసీపీ లో చేరుతున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలతో ఆ పార్టీలు ఖాళీ అవ్వడం ఖాయమని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు . శుక్రవారం 16వ డివిజన్ కు చెందిన జనసేన యువ నాయకులు



చెన్నంశెట్టి చైతన్య నాయకత్వంలో దాదాపు 100 మంది యువకులు,మహిళలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంకు మద్దతు తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం కృషి చేయడానికి ముందుకు రాగా వారందరికి అవినాష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తరువాయి 2లో..

## వైసీపీకి ఓటు వేస్తే రాష్ట్రం అంధకారం లోకి..

### కాగిత కృష్ణ ప్రసాద్

పెడన, మేజర్ న్యూస్‌బీ ఈసారి వైసీపీకి ఓటు వేస్తే అధికారంలోకి వస్తే రాష్ట్రం పూర్తిగా అంధకారం అవుతుందని ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ విజయాన్ని



చేకూర్చాలని నియోజకవర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజలను కోరారు. ఈ మేరకు మండల పరిధిలో గల పెనుమల్లి గ్రామంలో కాగిత కృష్ణ ప్రసాద్ ఆయన సతీమణి కాగిత శిరీష ఎన్నికల ప్రచారాన్ని తమ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యొక్క సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వివరించామన్నారు .వైసిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ - జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొని బ్రహ్మరథం పట్టారు.

## ఇంటియింటికి కొల్లు రవీంద్ర.

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం బైరాగిపాలెం, పిల్లరాగ్రొవిపాలెం, బొర్రపోతుపాలెం లో ఇంటియింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు





గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర.



18వ డివిజన్,కంచర్ల కోటయ్య స్ట్రీట్,తమ్మిన పోతురాజు స్ట్రీట్,మిరియాల వారి స్ట్రీట్,సంగుల పేరయ్య స్ట్రీట్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్

(మొదటిపేజీ తరువాయి)

## మళ్లీ ఎగిరేది వైఎస్ఆర్ జెండానే..





మెజార్టీతో గెలిపించాలని కోరారు. జయశ్రీ మాట్లాడుతూ చిల్లకల్లు నుండి జగ్గయ్యపేటకు 14 కోట్ల రూపాయలతో ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం చేపట్టి మరొక కోటి రూపాయలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారని నియోజకవర్గన్ని అభివృద్ధి చేయాలంటే అది ఒక్క ఉదయభాను సాధ్యమవుతుందని అన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీ కేశినేని నాని ని, అలాగే ఉదయభాను ని ఫ్యాన్ గుర్తుపై 2 ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## తూర్పు లో ఖాళీ అవుతున్న టీడీపీ,జనసేన

అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమలతో ప్రజల్లో తిరుగులేని ఆదరణ లభిస్తోంది అని, ప్రతిపక్ష పార్టీల సభలకు, ర్యాలీ లకు జనాలు రాక పక్క నియోజకవర్గల నుండి డబ్బులిచ్చి మరి తరలించే పరిస్థితి ఏర్పడింది అని ఎద్దేవా చేశారు. ఇటీవల క్రిష్ణలంక, పటమాట ప్రాంతాల నుండి కూడా ప్రతిపక్ష పార్టీలలో గౌర్వపదమైన పదవులలో ఉన్న నాయకులు కూడా వైసీపీ పార్టీలో చేరడం తో మా బలం మరింత పెరిగిందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, కొత్తపాత నాయకుల సమన్వయం తో ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని అవినాష్ ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి బహదూర్, వైసిపి నాయకులు బొడ్డు అప్పుల నాయుడు,గుమ్మడి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి హాయంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు: తాతయ్య

జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులతో,కార్యకర్తలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి, టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి శాసనసభ అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వారి సోదరులు శ్రీరాం బధ్రినారాయణ రావు కుమారుడు శ్రీరాం సంజయ్ కృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గ్రామంలో సిసిరోడ్లు,20 వేల లీటర్స్ ట్యాంక్ నిర్మాణం,అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం, ఎంపీపీ స్కూల్ కి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, సీఎం రిలీఫ్ ఫండ్స్ ఈ విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ హాయంలోనే జరిగాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో చేసింది ఏమీ లేదని,అభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పట్టణంలో తంగిరాల సౌమ్య జోరుగా ప్రచారం

నందిగామ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: పట్టణం లోని 7వ వార్డులో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే ప్రచారం నిర్వహిస్తున్నారు. కూటిమికి ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు అధికారంలోకి వస్తే అభివృద్ధి పక్కా అని చెబుతూ తంగిరాల సౌమ్య ముందుకు సాగుతున్నారు.నియోజకవర్గ కేంద్రమైన నందిగామ పట్టణంలో 7 వార్డులలో ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మహిళలు హారతులు పడుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తున్నారు. తంగిరాల సౌమ్యతో పాటు ప్రచారంలో భారీగా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.



# అడపా రాంబాబు ఆధ్వర్యంలో భారీ చేరికలు

### వైసీపీ ముఖ్యులు జనసేనలో చేరిక

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీలో చేరితే తన కుటుంబంలో చేరినట్లేనని మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మోపిదేవి, చల్లపల్లి మండలాల ప్రముఖులు



అడపా రాంబాబు ఆధ్వర్యంలో జనసేనలో చేరికల కార్యక్రమం చల్లపల్లిలో జరిగింది. ఓసీ, బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన పలువురు జనసేనలో చేరగా, వైసీపీ, కాంగ్రేస్ ముఖ్య నాయకులు జనసేన కండువాలు కప్పుకున్నారు. మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి, ఎంపీ వల్లభనేని బాలసౌరి తనయుడు వల్లభనేని అనుదీప్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కలుపుకుని నడుస్తానని వారినీ నడిపిస్తానని తెలిపారు. అందరిని కలుపుకొని జనసేన ను పటిష్టం చేస్తానని చెప్పారు. జనసేనకు ప్రధాన శక్తి యువశక్తి అనీ వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రతి ఒక్కరు గాజు గ్లాస్ గుర్తుని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలనీ మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో అప్రతిహతమైన విజయాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండలి కోరారు. ఎంపీ బాలసౌరి తనయుడు అనుదీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. మచిలీపట్నం పార్లమెంట్, అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన ఘన విజయం సాధించటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి సమన్వయంతో ముందుకు సాగుతూ జనసేన ను విజయ పథానికి చేర్చాలని కోరారు.

వైసీపీకి భారీ షాక్ లక్ష్మీపురం సర్పంచ్, మైనార్టీ నేత జనసేనలో చేరిక

చల్లపల్లి మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. దళిత నాయకుడు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు వైసీపీని వీడి జనసేనలో చేరారు. ప్రముఖ ముస్లిం నాయకుడు షేక్ నసీం ఘోరి వైసీపీని వీడి జనసేనలో చేరారు. వీరితోపాటు మోపిదేవి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోసూరు రామాంజనేయులు, ఉపసర్పంచి కంచర్ల పసి లతోపాటు పలువురు



నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఓసీ, బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన సుమారు 200 మంది జనసేన పార్టీలో చేరటంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరినట్లయింది. మోపిదేవి మండలంతోపాటు చల్లపల్లి, రామానగరం గ్రామానికి చెందిన పలువురు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. అడపా రాంబాబు ఆధ్వర్యంలో చేరికల పట్ల బుద్ధప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.

# రెండు జిల్లాల లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ గా లంకిశెట్టి నియామకం

ఫోటోరైటప్: 26ఎంటిఎం3

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ కు 2024-20 25 సంవత్సరానికి ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మరియు కృష్ణా జిల్లాకు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని "డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఫర్ లీగల్ ఎయిడ్ "విభాగానికి నియమిస్తూ జిల్లా గవర్నర్ గద్దే శేషగిరిరావు ఆదేశాలు



జారీ చేశారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు శుక్రవారం లంకిశెట్టి కి అందజేశారు. గత 18 సంవత్సరాలుగా మచిలీపట్నం లయన్స్ క్లబ్ లో క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్ గా, రీజియన్ చైర్మన్ గా అనేక పదవులు నిర్వహించిపలు సేవా అవార్డులు పొందిన లంకిశెట్టి బాలాజీ ని ఉభయ జిల్లాలకు "లీగల్ ఎయిడ్ జిల్లా చైర్పర్సన్ గా నియమించడం పట్ల మచిలీపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ మరియు పంచపర్వాల ప్రభాకర్ జిల్లా గవర్నర్ కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అంతర్జాతీయ సేవా సంస్థలు గుర్తింపు పొందిన పదవిని తనకు ఇచ్చినందుకు జిల్లా గవర్నర్ గద్దె శేషాగిరికి, జిల్లా క్యాబినెట్ వర్గానికి బాలాజీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కుటుంబ వ్యవస్థ లో నూతనంగా వివాహం జరిగిన జంటలు మధ్య చిన్న చిన్న విషయాలపై కోర్టుకు వస్తున్నారని,అటువంటి వారిని కౌన్సిలింగ్ చేసి లయన్స్ క్లబ్ యొక్క ప్రాధాన్యతను పెంచుతామని మానవహక్కులుగురించి చైత్యన్యం తీసుకునివస్తామనితెలియజేశారు. తనకు ఇచ్చిన పదవి ద్వారా రాబోయే విద్యా సంవత్సరంలో విద్యాసంస్థలలో చట్టాలు పట్ల అవగాహన పెంచుతామని,కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థకు రెండుజిల్లాలో లయన్స్ క్లబ్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించి ఎక్కువ స్థాయిలో కేసులు లోక్అదాలత్ లు ద్వారా పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని బాలాజీ తెలియజేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు పంచపర్వాల సత్యనారాయణ, గుంటముక్కల రామబ్రహ్మం, చలమలశెట్టి నరసింహారావు ధవలేశ్వరం ఉమామహేశ్వరరావు,చలమలశెట్టి సుబ్రమణ్యం తదితరులు లంకిశెట్టిని అభినందించారు.

# మహిళల అభ్యున్నతికి టిడిపి పథకాలు

గన్నవరం, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడతాయని గన్న,వరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో గురువారం సాయంత్రం ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మహాశక్తి ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పాస్



అయిన బాలికలకు కలలకు రెక్కల పథకం ద్వారా ఉన్నత చదువులకు ప్రభుత్వం హామీ తో బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం జనసేన బిజెపి బలపరిచిన టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యర్థుల నామినేషన్లలో సిత్ర విచిత్రాలు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల సందర్భంగా కృష్ణాజిల్లాలో సిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయి. ఓటు వేసే సమయంలో ఓటర్లను గందరగోళం చేసి ఆ ఓటు తమకు పడేందుకు గాను నామినేషన్ల



దాఖలు సమయంలోనే అభ్యర్థులు పలు పొలిటికల్ ట్రిక్స్ పే చేశారు. తమ ప్రత్యర్థుల పేర్లు కలిసే వారిని పట్టుకొచ్చి నామినేషన్ల స్వీకరణ చివరి రోజు వారితో ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేయించారు. ఈ ట్రిక్స్ ను రాష్ట్రంలోని ప్రధాన మూడూ రాజకీయ పార్టీల వారు పే చేయడం విశేషం. మచిలీపట్నం ఎంపి స్థానానికి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పేరు కలిసేలా సిహెచ్. బాలశౌరి అనే వ్యక్తితో, వైసిపి నుంచి పోటీ చేస్తున్న సింహాద్రి చంద్రశేఖరరావు పేరు కలిసేలా రావూరి చంద్రశేఖర్, అన్నే చంద్రశేఖర్ అనే వార్లతో, పెడన టిడిపి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ పేరు కలిసేలా కాగిత శ్రీహరి కృష్ణప్రసాద్ అనే వ్యక్తితో, గుడివాడ వైసిపి అభ్యర్థి కొడాలి వెంకటేశ్వరరావు పేరు కలిసేలా వెంకటశ్వరరావు కొడాలి అనే వ్యక్తితో, అవనిగడ్డ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ పేరు కలిసేలా బోయన బుద్ధప్రసాద్ అనే వ్యక్తితో నామినేషన్లు వేయించారు.

## పద్మశాలీల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:ఈ నెల 28వ తేదీన జరుగు జగ్గయ్యపేట నియోజకవర్గ పద్మశాలీల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ, వైఎస్ఆర్సిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక జేఆర్సి కళాశాల పక్కన ఉన్న %బాబా% కళ్యాణ మండపం నందు జరిగే పద్మశాలీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను,ఎంపీ కేశినేని శ్రీనివాస్ నాని,రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి,పద్మశాలి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి పాల్గొంటారని తెలిపారు. కావున ఈ ఆత్మీయ సమావేశంలో జగ్గయ్యపేట పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి పద్మశాలి కుల బంధువులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు మూసిని రాజ్యలక్ష్మి, పట్టణ పద్మశాలి అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, గుడ్ల రామారావు, యర్రమాది రామచంద్రరావు, ముసిని శివ, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపికి చెందిన 25 మైనార్టీ కుటుంబాలు వైఎస్ఆర్సీపీలో చేరిక

**-గుడివాడ కార్మిక నగర్ కు చెందిన మైనార్టీ కుటుంబాలకు....పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించిన వైఎస్ఆర్సీపీనాయకులు కొడాలిచిన్ని...జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, కొల్లు విజయ్**

**-రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధి కోసం సిఎం.జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది**

**-గుడివాడ నియోజకవర్గంలో మైనార్టీ సోదరుల శ్రేయస్సుకు ఎమ్మెల్యే కొడాలి నాని ఎంతో కృషి చేస్తున్నారు**

**-మైనార్టీ సోదరులందరూ సీఎం జగన్ కు మద్దతుగా నిలవా**

గుడివాడ, మేజర్‌న్యూస్: గుడివాడ పట్టణం కార్మిక నగర్ లో టిడిపికు చెందిన 25 టిడిపి మైనార్టీ కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కార్మిక నగర్లో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి మైనార్టీ కుటుంబాలకు ఎమ్మెల్యే



కొడాలి నాని సోదరుడు కొడాలి చిన్ని... వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొడాలి చిన్ని, హనుమంతరావులను స్థానిక మైనార్టీ యువత



ఘనంగా సత్కరించారు. అనంతరం మండలి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై ఎమ్మెల్యే కొడాలి నాని చేస్తున్న పని విధానం పేద ప్రజల శ్రేయస్సు ఆయన చేస్తున్న కృషి ముగ్ధులై పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు పార్టీలో చేరడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధి కోసం సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. 2019 నుంచి మైనార్టీల అభ్యున్నతి కోసం జగనన్న ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని గతానికి, ఇప్పటికి మధ్య తేడాను మైనార్టీ సోదరులు గమనించాలని హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. పేద ముస్లింలందరికీ దివంగత నేత వైఎస్సార్ రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. రాజకీయంగా మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా హనుమంతరావు అన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తుగా.. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినంగా ప్రభుత్వం జరుపుతుందని తెలిపారు. 'అన్ని రంగాల్లో మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని...అన్ని పదవుల్లో 50 శాతం అవకాశం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చేలా సీఎం జగన్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్, షేక్ నాగరవల్లి, షేక్ మస్తాన్వలి, షేక్ అజిత్, షేక్ ఇమామ్, %ఎ% ఫ్రేమ్, షేక్ సుభాని, షేక్ మీరావాలి, షేక్ బాల ఏసు, షేక్ ఫారుక్ అబ్దుల్లా, షేక్ నజీర్, కే కృష్ణ, షేక్ సుభాని, షేక్ మీ రావాలి, షేక్ మీరావాలి, ఎస్ కే బాబావాలి, షేక్ మిరావాలి, షేక్ బాషా, షేక్ జ్యోతి, టి గణేష్, కె కామేశ్వరరావు, పులయ్య పలువురు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# జగన్‌ను ఇంటికి పంపితేనే రాష్ట్రానికి భవిష్యత్తు :కేశినేని జానకి లక్ష్మి

**-48వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-కేశినేని శివనాథ్ సతీమణి, తనయుడు ప్రచారం**

విజయవాడ : వంద శాతం హామీలు అమలు చేస్తా... రాష్ట్రంలో దశల వారీగా మద్యం నిషేధించి ఓట్లు అడుగుతానని మాట ఇచ్చిన జగన్ మాట తప్పాడు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. మద్యం నిషేధం సంగతి గాలికొదిలేశాడు. మద్యం, ఇసుక, గంజాయి మాఫియాలకు రాష్ట్రాన్ని కేంద్రంగా మార్చాడు. మాట తప్పి, రాష్ట్రాన్ని సర్వనాశం చేసి, ప్రజలను మోసం చేసిన సైకో జగన్ ఇంటికి పంపించాలి. ఎన్డీయే కూటమిని గెలిపించి చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేయాలి అప్పుడే రాష్ట్రానికి భవిష్యత్తు వుంటుందని కేశినేని జానకి లక్ష్మి అన్నారు. టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మి, తనయుడు కేశినేని వెంకట్ పశ్చిమ నియోజవకర్గం 48వ డివిజన్ లో శుక్రవారం విస్తృతంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్డీయే అభ్యర్ధులైన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజవకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ చిట్టినగర్ ఈద్గా రోడ్, పోతునాదయ్య సందు, బ్రహ్మంగారి మఠం కొండప్రాంతం, బంగారయ్య కొట్టు రోడ్డు వరకు ఈ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది.. ఈ ప్రాంతంలో రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులతో పాటు, ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందచేసి...చంద్రబాబు అధికారంలోకి రాగానే అందించబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రధాన ధ్యేయమని వారిద్దరూ వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షమ ఫలాలు అందే విధంగా చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారని తెలిపారుఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న సుజనా చౌదరికి కమలం గుర్తుపై , ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు పెరబత్తుల రమణ, పెరబత్తుల రాజేశ్వరి, ఉప్పెడ రాము, వెస్ట్ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు ఆర్.మాధవ, దేవర జోగేష్, నాగుర్, కాజా, పొన్నాడి రాము, ఈది పార్వతి, దాసరి నాగమణి, లింగం వాణి, అడ్డూరి శంకర్, పిల్లా సాయి, పొన్నాడ రాము, బిజెపి మండలాధ్యక్షుడు దేవిన హరిప్రసాద్ లతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాగునీరుకు తాగునీరుకు అధిక ప్రాధాన్యం ఇస్తాం

**-గంజాయి రహిత జగ్గయ్యపేట గా తీర్చిదిద్దుతా**
**-నీతివంతమైన పాలన అందిస్తా**
**-ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించి ఓటు వేయండి**
**-టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి శాసనసభ అభ్యర్థి: తాతయ్య**

జగ్గయ్యపేట,ఏప్రిల్26,మేజర్ న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవసాయ దారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. నీటి ఎద్దడి లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా సాగునీరు అందిస్తామని, పోలంపల్లి మున్నేరు ప్రాజెక్ట్ అసంపూర్తిగా ఉండిపోయిందని మా హయాంలో సిమెంట్ లైనింగ్ కు 60 కోట్లు వెచ్చించామని ప్రాజెక్టుకు గండి పడితే ఈ ప్రభుత్వం పుట్టలేని పరిస్థితుల్లో ఉందని పోలంపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి మున్నేరు ఆయకట్టు రైతులకు నీరందిస్తామని తాతయ్య అన్నారు. తక్కెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము తెలుగుదేశం ప్రభుత్వం లోనే పూర్తి చేసినప్పటికీ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొక్కుబడిగా స్విచ్ ఆన్ చేసారు. కానీ నీరందించలేకపోయారని, తక్కెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను పూర్తి చేసి తక్కెళ్ళపాడు, కాసారం ప్రాంతవాసులకు సాగునీరు అందిస్తా. అదే విధంగా కంచల, వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కూడా మూలన పడింది. దాని రిపేరు పనులను పూర్తి చేసి ఆయకట్టుకు నీరందిస్తామని మా ప్రభుత్వం ఏర్పడగానే పాలేరు మున్నేరు లపై చెక్ డాములు ఏర్పాటు చేస్తామని,ప్రభుత్వ కళాశాల లేక చాలా నియోజకవర్గాల్లో విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కానీ మన నియోజకవర్గంలోని50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్ జి ఎస్ కళాశాలలో ఈ ప్రభుత్వం వచ్చాక ఎయిడెడ్ కాలేజ్ తీసివేశారని దీనివల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మా ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థినీ విద్యార్థులను ఆదు కుంటామని తాతయ్య అన్నారు. మాహయాంలో ఇండస్ట్రీస్ బాగా ఉండేవని ఈ ప్రభుత్వం వచ్చాక ఇండస్ట్రీస్ రంగం దెబ్బతిన్నదని, మా ప్రభుత్వం వచ్చాక కొత్తగా పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అలాగే




నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు లేని వారికి మా హయాంలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు అందిస్తామని అన్నారు. పక్కా గృహాలు కూడా ఏర్పాటు చేస్తామని తాతయ్య అన్నారు. అలాగే చంద్రన్న బీమా, పెళ్ళికానుక, విదేశీ విద్య, ఎస్సీ ఎస్టీ బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని, బీసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి విచ్చలవిడిగా అమ్మ కాలు కొనసాగుతున్నాయని, జగ్గయ్యపేట నుండి కూడా గంజాయి హైదరాబాదుకు తరలిస్తున్నారని మేము అధికారంలోకి వచ్చాక గంజాయి రహిత జగ్గయ్యపేట గా తీర్చిదిద్దుతానని అలాగే మట్టి, ఇసుక అవినీతికి అవకాశం లేకుండా నీతివంతమైన పాలన అందిస్తామని తాతయ్య అన్నారు. ప్రజలు ఒకసారి ఓటు వేసే ముందు ఆలోచించాలని ఇప్పుడున్న అభ్యర్థుల్లో మచ్చలేని అభ్యర్థి ఎవరో మచ్చ ఉన్న అభ్యర్థి ఎవరో, హత్యలకు ఆత్మ హత్యలకు ప్రేరేపించేది ఎవరో ఆలోచించాలని, అదేవిధంగా ఏ కుటుంబానికి అవినీతి ఆరోపణలు లేవో ఆలోచించాలని, ఎవరు నటిస్తున్నారో, ఎవరు ఆప్యాయంగా ఉంటున్నారో ప్రజలు గమనించాలన్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని మేము గెలిచిన 5 వార్డులను కూడా రీకౌంటింగ్ ఏర్పాటుచేసి దొడ్డిదారున గెలిచారని, హైకోర్టులో దీనిపై కేసు వేశామని తిరిగి రీకౌంటింగ్ చేపించి పురపాలక సంఘాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు. మేం అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేస్తాం. కృష్ణానది జలాలను పట్టణ శివారు ప్రాంతాలకు అందించేందుకు కృషి చేస్తానని తాతయ్య అన్నారు.

---

## విద్యావంతుల సంఖ్య పెరుగుతన్న కొద్దీ

# సమాజంలో సానుకూలమైన మార్పులు సంభవిస్తాయి

**– వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : సమాజ పురోగతిలో విద్య ముఖ్యపాత్ర పోషిస్తుందని, విద్యావంతుల సంఖ్య పెరుగుతన్న కొద్దీ సమాజంలో సానుకూలమైన మార్పులు సంభవిస్తుంటాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నిర్వచించారు. శుక్రవారం ఆయన మచిలీపట్నం మండల పరిధిలోని సుల్తాన్ నగరం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఐదేళ్ల పాలనలో జగనన్న ప్రభుత్వం అందించిన అభివృద్ధి ఫలాలు గూర్చి అందరికి తెలియచేస్తూ, 'గడప గడపకు మన సంక్షేమం' గూర్చి స్థానిక ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. సుల్తాన్ నగరం ప్రజలు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆప్యాయంగా ఆదరించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య విలువ తెలిసిన నాయకుడు కాబట్టే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యారంగంపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి మొగ్గదశ లోనే నాణ్యమైన విద్య, చక్కని వసతులను పేద, మధ్య తరగతి పిల్లలకు అందిస్తే అది పట్టమైన సమాజానికి పాదులు వేస్తుందని బలంగా విశ్వసించారన్నారు. ఏ ఒక్క ముఖ్యమంత్రి సాహసించని విధంగా వైఎస్ జగన్ ప్రాథమిక విద్యను సంస్కరించడానికి పట్టుదలతో పూనుకున్నారని అన్నారు. ఇందులో భాగంగా మన బడి, నాడు – నేడు అనే ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా ఎంతో విజయవంతంగా అమలు చేశారని ఆయన తెలిపారు. నాడు బిక్కుబిక్కుమంటూ 30 మంది విద్యార్థినీ విద్యార్థులు కూడా చదవని అనేక పాఠశాలలో నేడు ప్రభుత్వ పాఠశాలలో సీటు సంపాదించాలంటే ఎన్నో అగచాట్లు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేసిందన్నారు. ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబర్ 14న 'నాడు-నేడు' పథకాన్ని ప్రారంభించిందని ఈ స్కీమ్ కింద పాఠశాలల రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. స్కూళ్లకు కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి. పాఠశాలల్లో డ్రాపౌట్ రేటును తగ్గించాలని ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. మన బడి నాడు నేడు స్కీమ్ కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించారన్నారు. టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లతో విద్యుద్దీకరణ అలాగే తాగునీటి సరఫరా, దీంతో పాటు విద్యార్థులు, సిబ్బంది కోసం ఫర్నిచర్, పాఠశాలకు పెయింటింగ్, స్కూళ్లకు పెద్ద, చిన్న మరమ్మతులు, ఆకుపచ్చ సుద్ద బోర్డులు, ఇంగ్లీష్ ల్యాబ్స్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు నిర్మించి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపందించిందని పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బాలింతలు కూడా పన్నెండు రోజుల్లో కోలుకుంటారు..నీకు ఇంకా తగ్గలేదా జగన్

**-టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్**
**-జగన్ గులకరాయి డ్రామా పై మీడియా సమావేశం**
**-విద్యార్థులపై జగన్ చేసిన దాడి తాలుకా గాయాలు**
**-జగన్, వెల్లంపల్లి పై దర్శిత్ విమర్శనాస్త్రాలు**
**-మే13న జరగబోయే ఎన్నికల్లో ఓటుతో జగన్ పై దాడి**
**-యువత ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశం లోనే ప్రథమ స్థానం**
**-ఐదేళ్లుగా విద్యార్థుల జీవితాలతో జగన్ ఫుట్ బాల్**
**-ఎయిడెడ్ విద్యాసంస్థల భూములపై జగన్ కన్ను**
**-ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలుపుదల, విద్యార్థులు అప్పులపాలు**
**-జగన్, వెల్లంపల్లి డ్రామాలపై విరుచుపడ్డ టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు**

విజయవాడ : విద్యార్థులకు అండగా వుంటాను. మీ పిల్లలను చదివిస్తాను. ఉద్యోగస్తులను చేస్తా అంటూ మాయ మాటలు, కోడి కత్తి డ్రామ ఆడి అధికారంలో వచ్చిన జగన్... అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో విద్యార్థి లోకంపై దాడికి తెగబడ్డాడు. గత ఐదేళ్లుగా విద్యార్థుల జీవితాలతో ఫుట్ బాల్ ఆడుకుంటున్నాడు. విద్యార్థులకు అయిన గాయాలు పట్టించుకోని జగన్...కనిపించని గులకరాయి దెబ్బకి 13 రోజులైన స్టిక్కర్ లు అంటించుకుని డ్రామాలు ఆడుతున్నాడు. బాలింతలు కూడా పన్నెండు రోజుల్లో కోలుకుంటారు.ఇన్ని రోజులైన కనిపించని గులకరాయి గాయం జగన్ కి ఇంకా తగ్గలేదా? ఎలక్షన్స్ అయ్యే వరకూ స్టికర్ తొలగించరా అంటూ టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ విమర్శనాస్త్రాలు సంధించారు.

జగన్, వెల్లంపల్లి గులకరాయి డ్రామాపై, గత ఐదేళ్లుగా విద్యార్థులకు జగన్ చేసిన మోసాలపై టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ భవనం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దర్శిత్ తో పాటు టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి కూడా జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మీడియా సమావేశంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు తగలని గాయాలకు కనిపించే కట్లు కట్టుకొని వారి నిరసన, వ్యతిరేకత తెలియజేశారు.

ఈ మీడియా సమావేశంలో పొట్లూరి దర్శిత్ మాట్లాడుతూ "ఈ రోజు మా విద్యార్థి లోకంపై దాడి జరిగింది. ఈ దాడి చేసింది స్వయానా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. కనిపించని ఓ గులకరాయి తగిలితేనే పన్నెండు రోజులుగా నాటకాలు ఆడుతున్న పరిస్థితి వుంది. మరి గత ఐదు సంవత్సరాలు గా జగన్ విద్యార్థుల జీవితాలతో ఫుట్ బాల్ ఆడుకున్న పరిస్థితి రాష్ట్రంలో చూస్తున్నాము. దాని తాలుకా గాయాలే ఇవి అని మీకు తెలియజేస్తున్నాను. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కూడా ప్రతి ఏడాది ఏదోక విధంగా విద్యార్థుల జీవితాల మీద అనేక రకాల

**దాడులు చేసిన వ్యక్తి జగన్ రెడ్డి..**

ముందుగా స్కూల్ విద్యార్థులపై ఒకరకమైన దాడి..ఎలా అంటే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక డీఎస్సీ కూడా ప్రకటించకుండా, ఉద్యోగాలు భర్తీ చేయకుండా, స్కూల్ నాణ్యమైన విద్యను అందించే కార్యక్రమానికి గండి కొట్టిన పరిస్థితిని చూశాం. అదే విధంగా ఇంటర్ విద్యార్థులు, డిగ్రీ విద్యార్థుల విషయానికి వస్తే వాళ్ల పై మరో రకమైన దాడి జరిగింది. ఎయిడెడ్ విద్యా విధానంలో అత్యంత నాణ్యమైన విద్యను అందుకుంటున్న విద్యార్థులపై దాడి జరిగింది. ఈ బకాసురుడు ఎయిడెడ్ విద్యా సంస్థల భూములపై కన్నేసి వాటిని మింగేయాలనే ఆలోచనతో ఆనాడు ఎయిడెడ్ విద్యాసంస్థల యాజమాన్యాలను బెదిరించి ఆ భూములు అప్పగించాలని కోరితే... కొన్ని ఎయిడెడ్ విద్యా సంస్థల యజమానులు అప్పగించారు..కొన్ని కాలేజీలు అప్పగించలేదు. దీంతో విద్యార్థుల ఫీజులు భారీగా పెరిగిపోయాయి. నాణ్యమైన విద్య లోపించింది. అక్కడొక దాడి చేశాడు. అదే విధంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు పీజ్ రీయింబర్స్‌మెంట్ నిలుపుదల చేసి వారికి వెన్నుపోటు పొడిచి ఓ దాడి చేశాడు. అలాగే పిజి చదివే విద్యార్థులకు పూర్తిగా పీజ్ రీయింబర్స్‌మెంట్ రద్దు చేసి ఓ దాడి చేశాడు. అంబేడ్కర్ విదేశీ విద్య అనే ప్రతిష్టాత్మకమైన పథకాన్ని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి కోసం చంద్రబాబు అమల్లోకి తీసుకువస్తే, ఈ పెత్తందారి మనస్తత్వం గల జగన్ ఆ పథకాన్ని రద్దు చేసి ఆ సామాజిక వర్గాల విద్యార్థులపై దాడి చేశాడు.

ఇలా విద్యార్థులపై అనేక రకాల దాడులు చేసుకుంటూ ఐదేళ్ల కాలాన్ని వెల్లబుచ్చినటువంటి జగన్ రెడ్డి 12 రోజుల క్రితం తన పై దాడి జరిగిందని చెప్పి...కనిపించని గులకరాయి సాకుగా చూపించి..ఈ రోజు వరకు కూడా ఒక కట్టుకొని తిరుగుతా వున్నాడు. రాష్ట్రంలో ప్రజలు అనుకుంటున్నారు. బాలింతరాలైన సరే 12 రోజుల తర్వాత తన పనులు తాను చేసుకుంటుంది. అయినా జగన్ కనిపించని ఓ చిన్న గులకరాయి తగిలిందని హాస్పటల్ కి వెళ్లి సర్జరీ డ్రెస్ వేసుకున్నాడు .అక్కడ కుట్లు కూడా వేసిన పరిస్థితి లేదు. కేవలం ఒక స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా ఒక విషయం తెలియజేస్తున్నాను. ఎన్నికల వరకు జగన్ రెడ్డి ఆ స్టిక్కర్ తీయడు. స్టిక్కర్ పెట్టుకొని సిక్టర్ సిఎం..సిక్టర్ క్యాంపెయిన్ చేసుకుంటున్నాడు. ఈ సిక్టర్ సీఎంకి తోడుగా విజయవాడలో ఇంకో దుర్మార్గుడు వున్నాడు. కుడి కంటికి, ఎడమ కంటికి స్టికర్లు , కాటన్ మార్చుకుంటూ ప్రజల్ని మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఈ దండుపాళ్యం ముఠా అంతా డ్రామాలు ఆడుతూ ఓట్లు అడగటానికి వస్తున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థి లోకం తరుపున ఒకటే తెలియజేస్తున్నాము. మీ మీద భౌతిక దాడులు చేయలేము కానీ, ఓటు ద్వారా రేపు మే13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో దాడి చేసి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థులందరూ సన్నద్ధంగా వున్నారని తెలియజేస్తున్నాను. విద్యార్థులు, యువతకు ఈ జగన్ రెడ్డి చేసిన అన్యాయం అంత ఇంత కాదు. లక్షకు పైగా వున్న బ్యాక్ లాగ్ పోస్టులన్నీ కూడా చంద్రబాబు నాయుడు ఆ సమయంలో భర్తీ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం మారిన తర్వాత జగన్ రెడ్డి వాటిని భర్తీ



చేయలేదు. పోలీసులు ఉద్యోగాలు భర్తీ చేయలేదు. టీచర్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు. ప్రతి ఏడాది విడుదల చేస్తానన్న జాబ్ క్యాలెండర్ హామీ నెరవేర్చలేదు. విద్యార్థులకు గత ఐదేళ్లుగా అన్యాయం చేసిన ఈ దుర్మారపు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే వుంది. గతంలో చంద్రబాబు 6 లక్షల ఉద్యోగాలు చూపించి యువతకు ఒక దిక్సూచిలా నిలిచారో..రేపు ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పించటానికి సిద్ధంగా వున్నారు. జగన్ రెడ్డి నిలిపివేసిన నిరుద్యోగ భృతిని కూడా మళ్లీ అమలు చేయబోతున్నారు.

జగన్ రెడ్డి టైమ్ అయిపోయింది. విద్యార్థులు, యువతతో పెట్టకుంటే రాజ్యాలు కూలిపోయాయి., రాజ్యాధికారాలు మారిపోయాయి. రేపు నిన్ను అధికారం నుంచి దించేది మోసపోయిన విద్యార్థులు, యువత అనే సంగతి తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 23 వేల మంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు కాబట్టే ఇంత పెద్ద ఎత్తున యువత ఆత్మహత్య చేసుకుంది. రైతుల ఆత్మహత్య గురించి తెలుసు. యువత ఆత్మహత్యల విషయంలో రాష్ట్రం దేశంలోనే సింహభాగంలో వుంది. ఈ పరిస్థితి మన రాష్ట్రంలో వుండటం మనకే కాదు రాష్ట్రానికి కూడా సిగ్గు చేటు..అనంతపురంలో శ్రీకాంత్ అనే నిరుద్యోగి ఉద్యోగం దొరక్క ఆత్మహత్య చేసుకున్నాడు. వాళ్ల కుటుంబానికి జగన్ రెడ్డి ఏమని సమాధానం చెబుతాడు. జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సిద్ధం అంటూ ప్రచార సభలు నిర్వహిస్తున్నాడు. జగన్ రెడ్డి దేనికి సిద్ధం, ఉద్యోగాలు ఇవ్వకపోవటానికి సిద్ధం, యువత ఆత్మహత్యల కారణానికి నువ్వు సిద్ధం, రేపు నువ్వు ఓడిపోవటానికి కూడా నువ్వు సిద్ధంగా వుండాలని"" తెలియజేస్తున్నాను.

**జగన్మోహన్ రెడ్డి కపట నాటకాలు ఆపాలి. : రేపాకుల శ్రీనివాస్**

జగన్ మోహన్ రెడ్డి పన్నెండు రోజుల నుంచి కపట నాటకాలు ఆడుతున్నాడు. నీ కపట నాటకాలు ఆపాలి. ఈ ఐదేళ్లలో ఏ విద్యార్థి యువతకు న్యాయం చేశావని అడుగుతున్నాను. విద్యార్థి లోకానికి ఏమి చేస్తానన్నావు. మాట తప్పను..మడమ తిప్పను అన్నావు. ఈ ఐదేళ్లలో విద్యార్థుల జీవితాన్ని నాశనం చేశావు. అరచేతిలో వైకుంఠం చూపించి విద్యార్థుల చెంప మీద పెళ్లున కొట్టావు,ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు యువత తో పాటు విధ్యార్థి లోకం మొత్తం సిద్దంగా వుంది. ఇక జగన్ రెడ్డి సిక్టర్ వ్యాపారాలు, సిక్టర్ డ్రామాలు ఆపాలి. అలాగే విజయవాడలో ఒక కపట నాటకదారుడు వున్నాడు. వెస్ట్ నియోజకవర్గం నుంచి సెంట్రల్ నియోజకవర్గంకు వచ్చి నాటకాలు వేస్తున్నాడు. నిన్నటి వరకు రూపాయి స్టిక్కర్ వేసిన కపటనాటక సూత్రధారి జగన్ రెడ్డి, నిన్న పులివెందులలో పది రూపాయల స్టిక్కర్ అంటించాడు. ప్రస్తుతం జగన్ రెడ్డి పులివెందులలో కూడా గెలవలేని పరిస్థితి వుంది. ఏదైతే యువతను జగన్ రెడ్డి మోసం చేశాడో వారికి భరోసా ఇవ్వటానికి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని తెలియపర్చారు. ఇప్పటికే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రకటించారు. యువత తోపాటు విద్యార్థి లోకం మొత్తం ఎన్డీయే కూటమికి మద్దతు తెలియజేస్తుంది. ఐదేళ్లుగా మా విద్యార్థులపై చాలా దాడులు చేయించావు. అప్పుడు మాకు తగిలిన దెబ్బలు గురించి ఆలోచించావా...ఇప్పుడు కనిపించని రాయితో దెబ్బ తగిలిందని కపట నాటకాలు ఆడుతున్నావు. ఈ మాటలు నమ్మటానికి ప్రజలు సిద్దంగా లేరు.

**ఒంటి కన్ను రాక్షసుడు వెల్లంపల్లి-పి.చరణ్ సాయి**

విజయవాడ లో ఒంటి కన్ను రాక్షసుడు తిరుగుతున్నాడు. కంటికి సిక్టర్ అంటించుకుంటే చాలా ఇబ్బందిగా వుంది. 13 రోజుల నుంచి ఆయన ఎలా పెట్టుకున్నాడో అర్ధం కాని పరిస్థితి. ఈ రోజు రాష్ట్రంలో ప్రజలను మభ్య పెట్టి. తన మీద జరగని దాడిని మా మీద దాడి జరిగింది..కుట్రపూరితంగా అధికారంలో రాకముందే దాడులు చేస్తున్నారని చూపించటానికే విజయవాడలో వెలంపల్లి కంటికి స్టికర్లు వేసుకుని ఒంటికన్ను రాక్షసుడిలా తిరుగుతున్నాడు. రాష్ట్రంలో లక్షన్నర మంది యువత ఉపాధి కోసం రాష్ట్రం వదిలి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతే ఆ రోజు ఎందుకు మాట్లాడలేదు. అనంతపురంలోని ఎయిడెడ్ కాలేజీ విద్యార్థులు మా కాలేజీలు తీసుకోవద్దని చెబితే పోలీసులు లాఠీ చార్జీ చేస్తే, విద్యార్థుల తలలు పగిలినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదని అడుగుతున్నాను. దాడి జరిగిందంటున్నారు. కానీ రాయి ఎక్కడ వుందో ఎవరు చెప్పలేకపోయారు. మీ పక్కన అంతమంది ఎన్.ఎస్.సి కమాండర్లు వున్నారు, నువ్వు వున్నావు. కానీ రాయి కనిపించలేదు. అయినా దాడి జరిగింది. ఎవరికైనా రోజు రోజుకి గాయం తగ్గుతుంది. వీళ్లకి ఏంటో రోజ రోజుకి గాయం పెరుగుతోంది. గాయం తగిలినప్పుడు చిన్న ప్లాస్టర్ వేసుకున్న జగన్...నిన్న పులివెందులలో అఫిడవిట్ దాఖలు చేయటానికి వెళ్లిన సమయంలో ఇంత పెద్ద ప్లాస్టర్ వుంది. అదేంటో అర్ధం కానీ పరిస్థితి. జరగని ఒక దాడిని జరిగినట్లు మభ్యపెట్టి ప్రజలను, విద్యార్థులను మోసం చేయటానికి ఈ జబర్దస్త్ బ్యాచ్ రోడ్డు మీదకు వచ్చింది. ఈ రోజు వీరి నాటకాలు నమ్మటానికి ప్రజలు సిద్దంగా లేరు. జగన్ మోహన్ రెడ్డి తన తో పాటు తన జబర్దస్త్ ఆర్టిస్తులను ఇంటికి తీసుకువెళ్లటానికి సిద్దంగా వున్నాడు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలు వలస వెళ్లిన విద్యార్థులు ఈ దండుపాళ్యం బ్యాచ్, ఒంటి కన్ను రాక్షసుడి బ్యాచ్, జబర్దస్త్ బ్యాచ్ ను ఓడించేందుకు సిద్దంగా వున్నారు. యువతకు, విద్యార్థులకు రాబోయే ఎన్డీయే ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంది. ఈ మీడియా సమావేశంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులు కె.ప్రవీణ్, మనీష్ వర్మ పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో నేటికి 2,79,054 మంది ఓటర్లు

### గన్నవరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన రిటర్నింగ్ అధికారి

గన్నవరం, ఏప్రిల్25,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం గన్నవరంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గన్నవరం తాసిల్దార్ ఎన్.ఎస్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్ పవన్ కుమార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణకు సంబంధించి వివరాలు మీకు అందజేయడం జరిగిందని, అలాగే పోలింగ్ కేంద్రాల వారిగా మండలాల ఓటర్ సంఖ్యను మీకు అందజేశామని, దీని ప్రకారం గురువారానికి నియోజకవర్గ వ్యాప్తంగా 2,79,054 మంది ఓటర్లు ఉన్నారని, విజయవాడ రూరల్ మండలంలో 88,878 మంది, గన్నవరం మండలంలో 74,382 మంది, బాపులపాడు మండలంలో 71,954 మంది, ఉంగుటూరులో 43,840 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఈ రోజు తో ఇష్యూ చేయడానికి గడువు ముగుస్తుందని, ఫెలిసిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఎలాట్ అయ్యాక రెండు రోజులు కార్యక్రమం నిర్వహించి వారికి ఓటింగ్ వెయ్యడానికి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ, సర్వీస్ ఓటర్ వివరాలు, మోడల్ పోలింగ్ కేంద్రాల గురించి వివరంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ హోమ్ ఓటింగ్ కి సంబంధించి ఎప్పటివరకు ఇష్యూ చెయ్యటానికి గడువు ఉంది? ఎప్పుడు అప్లై చేసుకోవాలని అడగగా... ఈనెల 26వ తేదీ వరకు 85సంవత్సరాలు మించిన వారికి హోమ్ ఓటింగ్ కు సమయం ఇచ్చామని, శుక్రవారం సాయంత్రం లోపుగా హోమ్ ఓటింగ్ కి సంబంధించిన ఓటర్లు బి.ఎల్.ఓ లకు సమాచారం ఇస్తే వారికి హోమ్ ఓటింగ్ కి అవకాశం కల్పిస్తామని తెలియచేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నాదెండ్ల మోహన్ (బిజెపి), తంగిరాల శ్రీనివాస్ (టిడిపి), నీలం ప్రవీణ్ కుమార్ (వైయస్సార్సీపీ), వెలగా నరశింహారావు (సిపియం), ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఏ.ఎస్.ఆర్ గోపాలరెడ్డి పాల్గొన్నారు.



# రాజీవ్ నగర్ నందు బాబును మళ్లీ రప్పిద్దాం




విజయవాడ:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు 63వ డివిజన్ రాజీవ్ నగర్ నందు బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగానే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ ఆంధ్రప్రదేశ్ బాగుపడాలంటే, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావాలంటే, మహిళల అభ్యున్నతి జరగాలంటే, బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే, మైనారిటీలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బాబును రప్పిద్దామని ముక్తకంఠంతో చెబుతున్నారని అదే నినాదాన్ని తీసుకొని బాబుని రప్పిద్దాం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించటం జరిగిందని తెలిపారు. ఈరోజు సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని అనుబంధాల సంఘాల వాళ్ళు, ప్రజా సంఘాల వారు, వివిధ అసోసియేషన్ కి చెందినవారు బాబును తప్పిదం కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, లబ్బా వైకుంఠం, బత్తుల కొండ, కోలా శ్రీను, పైడి తులసి, ఖాసీం, లబ్బ దుర్గ, బచ్చా ఆంజనేయులు , పెద్ది శ్రీను, మెహర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలు-2024 పూర్తిపారదర్శకంగా

# ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడాలి

### ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించబడేలా ముందస్తు చర్యలు చేపట్టాలని శుక్రవారం బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ ప్రసాద్ ప్రలధ్ అక్కనౌరు పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. మొదట బందరు తాలూకా పోలీస్ స్టేషన్ను సందర్శించి ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, గత ఎన్నికల్లో చోటు చేసుకున్న సంఘటనలు మొదలైన అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నది అక్కడ పోలీస్ వారు చేపడుతున్న ముందస్తు చర్యల గూర్చి తెలుసుకున్నారు. అనంతరం పోలాటితిప్ప, కోన గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎస్పై తో కలిసి సందర్శించి, అక్కడ చుట్టూ ఉన్న భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేసారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి ఆరా తీశారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.



# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వైసిపి ప్రభుత్వం రావాలి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము

కృత్తివెన్ను ఏప్రిల్ 25 మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమని పెడన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు.గురువారం మండలంలోని గరిశపూడి పంచాయతీ పరిధిలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాయని ప్రతి కుటుంబానికి మేలు జరిగితే మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని పెడన నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడప గడపకు వెళుతూ వైసీపీ పార్టీ ని ఆదరించాలని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, సర్పంచులు నాగిడి నాగార్జున, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు అధికారంలో రావాలి




**-కేశినేని స్నిగ్ధ**

**-57వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**



**-కేశినేని శివనాథ్ తనయురాలు ప్రచారం**

విజయవాడ: బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయురాలు కేశినేని స్నిగ్ధ ఎన్నికల ప్రచారం శుక్రవారం సెంట్రల్ నియోజకవర్గం 57 వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట లో ప్రారంభించారు. ఎన్డీయే అభ్యర్థి ఎంపిగా కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ పోలీస్ స్టేషన్ రోడ్, స్కూల్ రోడ్, వాటర్ ట్యాంక్ రోడ్, జామతోట రోడ్ లలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం రాష్ట్రానికి ఎంత అవసరమో చెప్పి,,,ఎన్డీయే అభ్యర్దుల్ని గెలిపించాలని కోరారు. ఎన్డీయే అభ్యర్థులైన కేశినేని శివనాథ్, బొండా ఉమాకి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఇన్ చార్జ్ ఎరుబోతు రమణరావు, డివిజన్ పార్టీ అధ్యక్షుడు బోని నాని, జనసేన పార్టీ అద్యక్షుడు పైలా ప్రకాష్, వేణు, బి. సత్యనారాయణ, రాజు, రాణి, లీల, శృతి, సాయి లతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లోకేష్ సమక్షంలో టిడిపిలోకి నగరాల ప్రముఖులు!

**-కేశినేని చిన్ని నేతృత్వంలో పార్టీలోకి భారీగా చేరికలు**

**-టిడిపి లో చేరిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తాడి శకుంతల**

అమరావతి: విజయవాడకు చెందిన నగరాల సామాజికవర్గ ప్రముఖులు యువనేత నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో ఎంపి అభ్యర్థి కేశినేని చిన్ని ఆధ్వర్యాన సుమారు 400 కుటుంబాలు తరలివచ్చి పార్టీలో చేరారు. వారందరికీ యువనేత లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోనే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తాడి శకుంతల కూడా టిడిపిలో చేరారు. ఆమెకు పసుపు కండువా కప్పి లోకేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బలహీనవర్గాలకు పుట్టినిల్లు లాంటిది, టిడిపి ద్వారానే బలహీనవర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏనాడు బిసిలపై దాడులు, వేధింపులు లేవు. జగన్ అధికారంలోకి వచ్చాక 26వేలమంది బిసిలపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి రక్షణ చట్టంతో బలహీనవర్గాలకు రక్షణ కల్పిస్తామని చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇప్పటికే బిసి డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గుజ్జరి అమర్ బాబు (మాజీ ఎమ్మెల్యే మరుపిళ్ల చిట్టి గారి మనవడు), లింగిపిల్లి అప్పారావు (అధ్యక్షుడు, శ్రీ నగరాలు దేవస్థానం), పిల్లా శ్రీనివాసరావు (కోశాధికారి, శ్రీ నగరాలు దేవస్థానం), రాంపిళ్ల శ్రీనివాసరావు (గౌరవాధ్యక్షులు, నగరాలు ఐక్యవేదిక, ఆంధ్రప్రదేశ్), ఈడి ఎల్లరాజారావు (మాజీ సెక్రటరీ, శ్రీనగరాలు దేవస్థానం), లింగిపిల్లి రామకృష్ణ (అధ్యక్షుడు, శ్రీనగరాలు ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ), బెవర సూర్యనారాయణ (గౌరవాధ్యక్షుడు , శ్రీనగరాలు దేవస్థానం) అడ్డూరి రాము (అధ్యక్షుడు, కృష్ణాజిల్లా నగరాల సంఘం), కమందుల నరసింహారావు (కార్యదర్శి, కృష్ణాజిల్లా నగరాలు సంఘం), గుడెల శ్రీనివాసరావు (మాజీ అధ్యక్షుడు, కృష్ణాజిల్లా నగరాలు సంఘం), పిల్లా విజయ్ కుమార్ (కోశాధికారి, నగరాలు ఐక్యవేదిక, ఆంధ్రప్రదేశ్), తమ్మిన సూర్య జయనారాయణ రావు (మాజీ కోశాధికారి, ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం), బయన అచ్యుతరావు, మజ్జి సాంబశివరావు, నాగోతి వాసు, నాగోతి రవి కుమార్, గర్రె మురళీ మోహన్, చింతాడ బాలకృష్ణ, మరుపిళ్ల సత్తిబాబు, కోరికని దివాకర్, మాకిన సత్యనారాయణ, చీపిళ్ల వెంకటేశ్వరరావు, దేవిన సతీష్, మరుపిళ్ల వాసు తదితరులు ఉన్నారు.

